క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు

● తహసీల్దార్ రామారావు

డెంకాడ: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఇబ్బంది పడకుండా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ రామారావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 53 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని.. వీటన్నింటినీ పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో కూడా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

పేదల కడుపుకొట్టడం సరికాదు..

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



పూసపాటిరేగ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల కడుపు కొట్టే విధానాలు మానుకోవాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు హితవు పలికారు. మండలంలోని వెంపడాంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు ఎందుకంత అక్కసని ప్రశ్నించారు. ఒకటో తేదీ ఉదయం పింఛన్ అందుకునే అవ్వాతాతలు నేడు ఇబ్బంది పడుతున్నారన్నారు. వలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. టీడీపీ చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. సరైన సమయంలో బుద్ధి చెబుతారని తెలిపారు.

సీతాలమ్మకు ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు

విజయనగరం టౌన్: సీతాలాష్టమి సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న శీతలమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనగా, అర్చకులు గోత్రనామాలతో పూజలు చేయించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సతీమణి పుష్పాంజలి, కుమార్తె సరిసహస్ర, తదితరులు కూడా అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు జగదీష్, శివ, దక్షిణామూర్తి, హేమంత్, మోగంటి సాయి, భాస్కర్, శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ రాజీనామా



ఎంపీడీఓ రామారావుకు రాజీనామా పత్రం అందజేస్తున్న వలంటీర్ ప్రసన్న

నెల్లిమర్ల రూరల్: మండలంలోని సీతారామునిపేట గ్రామానికి చెందిన వలంటీర్ రేగాన ఉదయ ప్రసన్నకుమార్ విధుల నుంచి తప్పుకుంటూ సోమవారం రాజీనామా చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తన రాజీనామా పత్రాన్ని ఎంపీడీఓ గిడుతూరి రామారావుకు అందజేశారు.

కాలుష్యం నుంచి కాపాడండి..



వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన రామచంద్రపేట గ్రామస్తులు

విజయనగరం అర్బన్: గ్రామానికి సమీపంలో నిర్వహిస్తున్న క్వారీ మిల్లుల కాలుష్యం నుంచి కాపాడాలని భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన పలువురు డీఆర్‌ఓ అనితను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కాలుష్య నియంత్రణ మండలి అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు.

దిలీప్‌ముఖర్జీకి నివాళులు

విజయనగరం అర్బన్: అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఉద్యోగుల సంఘ వ్యవస్థాపకుడు దిలీప్‌కుమార్ ముఖర్జీ (దాదా) 11వ వర్ధంతి సోమవారం స్థానిక ప్రేమ సమాజంలో ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రేమ సమాజంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. సంఘ ప్రాంతీయ కార్యదర్శులు అంబటి దుర్గ, వెంకటేష్, కేంద్ర కమిటీ నాయకులు ఫణికుమార్, మధుసూదనరావు, రీజనల్ మేనేజర్ డీఆర్‌కే రాజు, అడ్మిన్ సునీల్‌వర్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నీతివంతమైన పాలనకు మద్దతివ్వండి..

● వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలి
● డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌లను గజమాలతో ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

విజయనగరం : నీతివంతమైన పాలన అందించిన వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, పార్లమెంట్ సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని ఆరో డివిజన్ ప్రశాంతినగర్ ప్రాంతంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి పూలమాలలు వేసి, హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ, తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు.. నియోజకవర్గంలో తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం, జనసేనకు చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జోనల్ ఇన్‌చార్జ్ బొద్దాన అప్పారావు మాట్లాడుతూ... ఆరో డివిజన్‌లో ఏళ్ల తరబడి ఉన్న తాగునీటి సమస్యను ఎమ్మెల్యే కోలగట్ల పరిష్కరించారన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను మరోసారి గెలిపించాలని కోరారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండి అభివృద్ధిలో దూసుకుపోతుంటే టీడీపీ, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆయనకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారునాయుడు, జోనల్ ఇన్‌చార్జ్‌లు రెడ్డి గురుమూర్తి, బోడసింగి ఈశ్వరరావు, కార్పొరేటర్లు ఆల్తి సత్యకుమారి, గాదం మురళి, మాజీ కౌన్సిలర్ కోరాడ సూర్య ప్రభావతి, వైఎస్సార్‌సీపీ నాయకులు కేఏపీ రాజు, కోరాడ రాజు, పొంతపల్లి గోపి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి..

పూసపాటిరేగ : జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని వెంపడాం, తాళ్లపేట గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ, తదితరులు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒకటో తేదీన వలంటీర్ల ద్వారా అందే పింఛన్ల ప్రక్రియను చంద్రబాబు అండ్ కో ఆపించడం తగదన్నారు. టీడీపీ, జనసేన నాయకులు చేసిన పాపానికి వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కుల, మత రాజకీయాలకతీతంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.



దివ్యాంగ మహిళ ఓటును అడుగుతున్న కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు



తాళ్లపేటలో ప్రచార ర్యాలీలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు



వెంపడాంలో బడ్డుకొండ అప్పలనాయుడుకు విజయ తిలకం దిద్దుతున్న జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు నిర్మల

ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చే విధంగా సచివాలయం, వలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చారని కొనియాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్‌సీపీకి ఓటుతో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, అల్లాడ రమేష్, ఎన్. సత్యనారాయణరాజు, పిన్నింటి వెంకటరమణ, పిన్నింటి కుమార్, పిన్నింటి ఎల్లంనాయుడు, వాళ్లె అక్కునాయుడు, దాడిశెట్టి త్రినాథరావు, దాడిశెట్టి గోవిందరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, పిన్నింటి నారాయణరావు, దేశెట్టి గణేష్, చాపల సత్తిబాబు, బొల్లు రమేష్, తాడిశెట్టి బాబు, గాబు సూరప్పన్నరెడ్డి, కోట్ల రఘు, మహంతి లక్ష్మణరావు, కాంతాటి శ్రీనివాసరావు, ఎడ్ల రామకృష్ణ, టొంపల సీతారాం, పైడి మధు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం పూల్‌భాగ్: ఎస్సీ, ఎస్టీల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీల సామాజిక అభివృద్ధిపై సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో విజయవాడ స్వరాజ్ మైదానంలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒక జిల్లాకు అంబేడ్కర్ పేరు పెట్టడం చరిత్రలో నిలిచిపోయిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యుడు భాను మూర్తి, కార్పొరేటర్లు పైడిరాజు, శ్రీనివాసరావు, దుప్పాడ సునీత, బోనెల ధనలక్ష్మి, దాసరి సత్యవతి, పిడకల ప్రభాకర్, రాజ్‌కుమార్, లక్ష్మణ్, బంగారురాజు పాల్గొన్నారు.

కేసుల్లో ఇరుక్కోవద్దు



చీపురుపల్లి: గత్సలవలసలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ కిరణ్‌కుమార్‌నాయుడు

చీపురుపల్లి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనవసరంగా గొడవలకు దిగితే కేసులు తప్పవని, విద్యార్థులు కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్ నాశనమవుతుందని ఎస్‌ఐ కె.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు. ఎన్నికల నిబంధనలపై మండలంలోని పెదనడిపల్లి, గత్సలవలస గ్రామాల్లో ప్రజలకు ఆదివారం రాత్రి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.ఎన్నికల కేసుల్లో ఇరుక్కుంటే ఎంతటి వారైనా బయటకు రాలేరని స్పష్టం చేశారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

విజయనగరం రూరల్: పాలిసెట్ - 2024 ప్రవేశ పరీక్షకు సంబంధించి స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జె.ఆశారమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేస్తామన్నారు.

అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టండి..



సమావేశంలో మాట్లాడుతున్న యువజన విభాగం నాయకుడు ఈశ్వర్‌కౌశిక్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు

● జిల్లా యువజన విభాగం నాయకుడు ఈశ్వర్‌కౌశిక్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు

విజయనగరం రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కీలకపాత్ర పోషించాలని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకుడు జి.ఈశ్వర్‌కౌశిక్, ఎంపీపీ మామిడి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశాల మేరకు రాకోడు, పినవేమలి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ యువజన విభాగం కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని సహించలేక తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆ పార్టీకి కొమ్ముకాస్తున్న పత్రికలు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత యువజన విభాగంపై ఉందన్నారు. అలాగే సచివాలయ వ్యవస్థతో 1.4 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్టు చెప్పారు. సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అందిస్తున్న విషయాన్ని ఇంటింటికీ తెలియజేయాలని సూచించారు. వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలతో ఎక్కడ తాము ఓడిపోతామన్న భయం కూటమి పార్టీలకు పట్టుకుందన్నారు. దీంతో చంద్రబాబునాయుడు పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, రాకోడు, పినవేమలి సర్పంచ్‌లు పి.వెంకటరమణ, పీవీ సంతోష్‌కుమార్, యువజన విభాగం నాయకుడు కిలారి రాంబాబు, పార్టీ నాయకులు, యువజన విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



లెప్రసీ కాలనీవాసులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న క్షత్రియ పరిషత్ సభ్యులు

విజయనగరం రూరల్: డాక్టర్ పీవీజీ రాజు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా క్షత్రియ పరిషత్ ఆధ్వర్యంలో లెప్రసీ కాలనీలోని 60 కుటుంబాలకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ఎస్ఎన్ రాజు, పి.సీతారామరాజు, గొట్టిముక్కల రామరాజు మాట్లాడుతూ.. పీవీజీ రాజు ఆశయ సాధనకు చేస్తున్న కృషిలో భాగంగా ప్రతినెలా సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. మే నెల రెండో వారంలో పీవీజీ రాజు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో లెప్రసీ కాలనీ ప్రతినిధి దీప్తి, క్షత్రియ పరిషత్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

● మండలంలో 13 సచివాలయ భవనాలు పూర్తి
● మరో 6 రూఫ్ లెవెల్ స్థాయిలో ..
● ప్రజలకు అందుబాటులో సేవలు
● హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



భోగాపురంలో నిర్మాణం పూర్తయిన సచివాలయ భవనం-2

భోగాపురం: జాతిపిత మహాత్మా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. గ్రామాల్లో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఉన్న చోటనే ప్రభుత్వ సేవలు అందేలా కృషి చేస్తున్నారు. ప్రతి సచివాలయానికి 13 మంది వివిధ శాఖల సంబంధించిన ఉద్యోగులను నియమించి అన్ని రకాల సేవలందిస్తున్నారు. రాష్ట్ర రాజధానిలోని సెక్రటేరియట్‌ను తలపించేలా గ్రామాల్లో రూ.40 లక్షలు వెచ్చించి అన్ని హంగులతో సచివాలయ భవన నిర్మాణాలు చేపడుతున్నారు. భోగాపురం మండలంలో మొత్తం 22 పంచాయతీలకు గానూ 16 సచివాలయ భవనాలను అన్ని హంగులతో నిర్మిస్తోంది. వాటిలో ఇప్పటికే 13 సచివాలయ భవనాలు పూర్తి కాగా.. మరో ఆరు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయి.

ప్రజలకు అందిస్తున్న సేవలు

గతంలో ప్రజలు, విద్యార్థులు, రైతులు ఏ చిన్న పనికైనా మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. నేడు ఆ పనులన్నీ స్థానికంగా గ్రామ సచివాలయాల్లోనే అందుతున్నాయి. వీటివల్ల ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అవుతోంది. కుల, ఆదాయ సర్టిఫికెట్లు, అమ్మఒడి, నవరత్నాలు, హౌసింగ్ ఇళ్ల మంజూరు, పింఛన్ దరఖాస్తులు, ఆధార్ నమోదు, ఇంటి గుత్త, భూ సర్వే, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు, పంటల నమోదు, తదితర ఎన్నో సేవలు ఉన్న ఊరులోనే అందుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా భవన నిర్మాణాలు

మండలంలో 16 సచివాలయాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఒక్కో సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇప్పటికే 13 సచివాలయాల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. త్వరలోనే వీటిని కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం.

– చంద్రునాయుడు, పీఆర్ ఏఈ

పింఛన్ వచ్చింది..



నావయసు 59 ఏళ్లు. మూడేళ్ల కిందట నాకు పక్షవాతం వచ్చింది. ఎన్నో ఆస్పత్రులకు తిరిగినా ఫలితం లేకపోయింది. వలంటీర్ మా ఇంటికి వచ్చి పింఛన్ కోసం నాచేత దరఖాస్తు చేయించారు. వెంటనే నాకు పింఛన్ మంజూరు చేశారు. పింఛన్ ద్వారా వచ్చిన డబ్బులతో మందులు వాడుతూ చాలా సంతోషంగా జీవిస్తున్నాను.

– రామిశెట్టి సంజీబు, భోగాపురం గ్రామం

పనులు పూర్తవుతున్నాయి..



సచివాలయంలోనే పనులు పూర్తవుతున్నాయి. గతంలో చిన్న పనికి కూడా మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. నేడు గ్రామంలోనే సచివాలయం ఏర్పాటు కావడంతో అన్ని పనులు స్థానికంగా జరుగుతున్నాయి. భూ సమస్యలు, హౌసింగ్, పింఛన్, తదితర సమస్యలపై సచివాలయాల్లో దరఖాస్తులు అందజేయగానే అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు.

– దల్లి శ్రీరాములు, దల్లిపేట గ్రామం

సమస్యలు పరిష్కరిస్తున్నారు..



సీఎం జగనన్న మహోన్నత లక్ష్యంతో గ్రామాల్లో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సేవల కోసం మేమంతా భోగాపురం వెళ్లాల్సిన పనిలేదు. స్థానికంగానే మా సమస్యలను అర్జీల రూపంలో సచివాలయంలోని అధికారులకు విన్నవించుకుంటున్నాం. వారం రోజుల్లోపు సమస్యలు పరిష్కరిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

– జె శ్రీనివాసరావు, ముంజేరు గ్రామం

పేదల ప్రగతి కోసం మళ్లీ జగనే సీఎం కావాలి



మరడాంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్యకు హారతి ఇచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

• ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన పథకాలు పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి ఊతంగా నిలిచాయని, పేద ప్రజల ప్రగతి కోసం, వారి పిల్లల ఉన్నత చదువుల కోసం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జగన్ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని మరడాం గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కులం, మతం,పార్టీలు చూడకుండా పథకాలు అందజేశామన్నారు. నాడు-నేడులో భాగంగా పాఠశాలలను, ఆస్పత్రులను అభివృద్ధి చేశామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని వివరించారు. మరడాం గ్రామానికి జాతీయ రహదారి-26 నుంచి సిమెంట్ రోడ్డు నిర్మించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్పారు. ఇదే పంచాయతీలో కేంద్ర గిరిజన విశ్వ విద్యాలయాన్ని నిర్మిస్తున్నామని వివరించారు. టీడీపీ బూటకపు హామీలను నమ్మవద్దని, ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే కుమారుడు గురునాయుడు, స్థానిక నాయకులు పోతల శంకరరావు,మచ్చిట్టి ఆదినారాయణ, నడిరెడ్ల ఆదినారాయణ, పోతల అర్జున, జీరు గోవింద, దాసు తదితరులు పాల్గొన్నారు.